ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

సాధారణ పరిపాలన – అతిథిగృహాలు – ఏపి భవన్, న్యూఢిల్లీ – "2052-092-82-300" ఖాతా పద్దు క్రింద సిస్టం అడ్మినిస్ట్రేటర్ సర్వీసులను వినియోగించుకోవడానికి నెలకు రూ.40,000/-ల పారితోషికంతో 2 సంవత్సరాల కాలానికి కాంట్రాక్టు ప్రాతిపదికపై ఒక వ్యక్తిని నియమించేందుకు న్యూఢిల్లీలోని ఏపి భవన్ రెసిడెంట్ కమీషనరుకు అనుమతిని ఇవ్వడమయింది – ఉత్తరువులు - జారీ చేయడమయింది.

సాధారణ పరిపాలన (ప్రోటోకాల్.బి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెం.2673 **తేదీ :21 -12-2018**

ఈ క్రింది వాటిని చదవండి.

17-07-2018 తేదీగల న్యూఢిల్లీలోని ఏపి భవన్ రెసిడెంట్ కమీషనర్ లేఖ నెం. ఏపిజిహెచ్/ఎ1/01/2018

*****

ఉత్తరువు :

పై నిర్దేశంలోని లేఖలో, రాష్ట్ర విభజన పర్యవసానంగా, సిస్టం అడ్మినిస్ట్రేటర్ పదవిని తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించడం జరిగిందని ఏపి భవన్ రెసిడెంట్ కమీషనర్ నివేదించారు. అందుచేత, కంప్యూటరు, వీడియో కాన్ఫరెన్సింగ్ మున్నగువాటిని నిర్వహించడం చాలా కష్టంగా మారింది. తదుపరి, గౌరవ ముఖ్యమంత్రిగారు సందర్శిస్తున్నప్పుడు ప్రతినిధి బృందాలు ప్రజెంటేషన్లు ఇస్తూ ఉంటారు. క్రమంతప్పకుండా గౌరవ ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్సులు నిర్వహిస్తూ ఉంటారు. సిఎం కాటేజిలో శాశ్వత వీడియో కాన్ఫరెన్సింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడమవుతున్నది. వీటన్నింటికీ నిరంతర నిర్వహణ, అమలు అవసరముంది. అత్యవసర కారణాల వల్ల దీని కోసం అర్హత గల సిస్టం అడ్మినిస్ట్రేటర్ అవసరం ఉన్నది. పరిపాలన సమర్ధవంతంగా, సాఫీగా నిర్వహించడానికి మరియు వివిఐపిలు, వారి మద్ధతు సిబ్బంది సౌలభ్యం కోసం సిస్టం అడ్మినిస్ట్రేటర్ సర్వీసులు వినియోగించడానికి అంటే, కంప్యూటర్లు / సాఫ్ట్ వేర్ / హార్డ్ వేర్, ఇ-గవర్నెన్స్, నెట్ వర్క్ కు సంబంధించిన పనులు, ఎఇబిఎఎస్ – సిస్టంను పర్యవేక్షించడానికి, ఏపి భవన్ లో పనిచేస్తున్న అనుసంధాయకాధికారితో సమానంగా నెలకు రూ.40,000/- పారితోషికంతో రెండు సంవత్సరాల కాలానికి కాంట్రాక్టు ప్రాతిపదికపై సిస్టం అడ్మినిస్ట్రేటర్ ను నియమించేందుకు అనుమతిని ఇవ్వవలసిందిగా ఆయన కోరారు.

2. రెసిడెంట్ కమీషనరు, ఆంధ్రప్రదేశ్ వారి ప్రతిపాదన ఐటిఇ&సి శాఖ వారిచే అనుమతించబడింది.

3. ప్రభుత్వం ఈ విషయాన్ని శ్రద్ధగా పరిశీలించిన మీదట, సమర్ధవంతమైన మరియు పరిపాలన యొక్క సునిశితమైన పనితీరు మరియు వివిఐపిలు మరియు వారి సహాయక సిబ్బంది సౌలభ్యం కొరకు సిస్టం అడ్మినిస్ట్రేటర్ సర్వీసులు అంటే, కంప్యూటర్లు / సాఫ్ట్ వేర్ / హార్డ్ వేర్, ఇ-గవర్నెన్స్, నెట్ వర్క్ సంబంధిత పనులు, ఎఇబిఎఎస్ సిస్టం వంటి వాటిని పర్యవేక్షించడానికి నెలకు రూ.40,000/- పారితోషికంతో రెండు సంవత్సరాల కాలానికి కాంట్రాక్టు ప్రాతిపదికపై ఒక వ్యక్తిని నియమించేందుకు రెసిడెంట్ కమీషనరు, ఏపి భవన్, న్యూఢిల్లీ వారికి ఇందుమూలంగా అనుమతినివ్వడమయింది.

4. పై కాంట్రాక్టు సిబ్బంది నియామకానికి సంబంధించిన వ్యయాన్ని 2052-సచివాలయ సాధారణ సర్వీసు-092-ఇతర కార్యాలయ ఖర్చులు-82-ప్రత్యేక కమీషనరు ఏపి న్యూఢిల్లీ-300 ఇతర కాంట్రాక్టు సర్వీసుల అనే పద్దు నుండి ఖర్చును భరించడం జరుగుతుంది.

5. ఆర్థిక శాఖ వారి యు.ఓ.నెం.36022/231/2018-ఎఫ్ఎంయు-జిఏడి-1 లో సమ్మతితో ఈ ఉత్తరువును జారీ చేయడం జరిగింది.

(**ఆంధ్రప్రదేశ్** రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీచేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

ఈ క్రింది వారికి :

రెసిడెంట్ కమీషనర్

ఏపి భవన్, న్యూఢిల్లీ

పిఏఓ, ఏపి విజయవాడ వారికి

ప్రతులు

డిప్యూటీ పిఏఓ, ఏపి భవన్, న్యూఢిల్లీ

ఏజి, ఏపి విజయవాడ

ఐటిఇ&సి శాఖ

ఆర్థిక శాఖ

ఎస్.ఎఫ్ / ఎస్.సి

ఉతర్వుల మేరకు జరిచేయడమైనది

విభాగాధికారి